## కలెక్టర్, సమక్షంలో పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్





**మెదక్ ఫిబ్రవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సమక్షంలో గురువారం నిర్వహించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఈడియం సందీప్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా విమర్శలు చేయలే గాని వ్యక్తిగతంగా విమర్శ చేయడం దారుణం మెదక్ మున్నూరు కాపు సంఘం నాయకులు

**మెదక్ ఫిబ్రవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార భాగంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మున్నూరు కాపు రాష్ట్ర నాయకుని రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శ చేయడం దారుణమని మెదక్ మున్నూరు కాపు సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు మెదక్ పట్టణ సీనియర్ బీసీ నాయకున్ని మెదక్ మూడుసార్లు చైర్మన్ గా సేవలందించిన బట్టి జగపతిని వ్యక్తిగతంగా విమర్శించడం బీసీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు ఒక గౌర వ పదవి స్థానంలో ఉండి ఒక బీసీ నాయకుని వ్యక్తిగతంగా విమర్శించడం తీవ్రంగా ఖండిస్తున్నామని మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడలే గాని వ్యక్తిగత విమర్శ చేయడం సరికాదన్నారు మెదక్ మున్నూరు కాపు సంఘము నాయకులు

## చేగుంట సంద్రు సతీష్ ను ఘనంగా సత్కరించిన లైన్స్ క్లబ్ చేగుంట



**చేగుంట ఫిబ్రవరి 5 మెదక్ టుడే న్యూస్**
చేగుంట పట్టణ కేంద్రంలో సంద్రుకు సతీష్ ను ఘనంగా సత్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ చేగుంట లైన్స్ క్లబ్ చాలా అభివృద్ధిగా ఉంది అన్నారు ఈ అభివృద్ధి అంచల్ అంచల్ గా ఎదగాలని అన్నారు. చేగుంట లైన్ క్లబ్బు సేవ కార్యక్రమాలు రక్తదానం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అంగని వాడి పిల్లలకు పలకలు బ్యాగులు బికారి వారికి దుప్పట్లు, ఎన్నో సేవలు చేస్తున్నారు. నా పుట్టినరోజు నేను ఒక నిర్ణయం తీసుకున్నాను నేను కూడా లైన్స్ క్లబ్ లో చేరుతానని మీ సేవలో నేను కూడా సేవ చేస్తానని హామీ ఇస్తున్న లైన్స్ క్లబ్ కు ఎలాంటి సేవ కావాలంటే ముందుంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శంభుని శీను, సెక్రెటరీ కులబోయిన నాగరాజు,ట్రెజరర్ నాగేశ్వరరావు, సర్గం సిద్ధిరాములు, దాసోజు వీరబ్రహ్మం, నేలపల్లి సతీష్,బుర్కా నాగరాజు, ఆకుల సుఖేందర్,భోగరాజు రాములు,టెంట్ హౌస్ లింగమూర్తి,శీను,తదితరులు పాల్గొన్నారు

# ఆలయ భూమిలో నిర్మాణం అనేది పచ్చి అబద్ధం: కురుమ సంఘం స్పష్టత





**రామచంద్రాపురం, ఫిబ్రవరి :05**
**(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్‌లో కురుమ సంఘం భవన నిర్మాణంపై జరుగుతున్న ప్రచారాన్ని ఆ సంఘం సభ్యులు తీవ్రంగా ఖండించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. హనుమాన్ ఆలయ భూమిని ఆక్రమించి భవనం నిర్మిస్తున్నామన్న ఆరోపణల్లో వాస్తవం లేదని, అసలు భవనం ఏర్పడిన తర్వాతే ఆలయం నిర్మించబడిందని స్పష్టం చేశారు.చారిత్రక నేపథ్యం ఇదే..సంఘం ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం1973-74 కాలంలో: బీహెచ్ఈఎల్ విస్తరణలో భాగంగా మందుమూల గ్రామ భూములు విలీనం కావడంతో, నిర్వాసితులకు రామచంద్రాపురంలో ప్లాట్లు కేటాయించారు.భవన ఏర్పాటు: ఆ సమయంలోనే సుమారు 130 గజాల స్థలంలో కురుమ సంఘం భవనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుండి అక్కడే సంఘం సమావేశాలు జరుగుతున్నాయి.ఆలయ నిర్మాణం: సంఘ భవనం పక్కనే తదనంతర కాలంలో హనుమాన్ ఆలయాన్ని నిర్మించడం జరిగింది.ప్రస్తుత పరిస్థితి: శిథిలావస్థకు చేరిన పాత భవనాన్ని తొలగించి, అదే స్థలంలో నూతన భవన నిర్మాణ పనులను చేపట్టారు.ఆరోపణలు చేసేవారే కబ్జాదారులుకురుమ సంఘంపై అసత్య ఆరోపణలు చేస్తున్న జ్ఞానేశ్వర్ అనే వ్యక్తిపై సభ్యులు నిప్పులు చెరిగారు. ప్రభుత్వ పార్కు స్థలాలను కబ్జా చేసి రెండు భవనాలను నిర్మించిన ఆయనకు ఇతరులను విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. అలాగే ఆసుపత్రి సమీపంలో ఉండి రోగులకు ఇబ్బందిగా మారిన కల్లు కంపౌండ్‌ను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.హెచ్చరికఅన్ని కుల సంఘాలకు భవనాలు ఉన్నట్లే, రామచంద్రాపురంలోని 400 కురుమ కుటుంబాల అవసరాల కోసం ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని వారు తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం లేనిపోని రాద్ధాంతం చేస్తూ, కుల సంఘంపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు కరికె సత్యనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బందంకొమ్ములో బాక్సింగ్ అకాడమీ ప్రారంభం

**క్రీడల్లో యువత రాణించాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**అమీన్‌పూర్, ఫిబ్రవరి :05(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పటాన్‌చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని బందంకొమ్ములో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ'హనుమంత్ రెడ్డి స్పోర్ట్స్ బాక్సింగ్ ఓ కిక్ బాక్సింగ్ అకాడమీ'ని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి అకాడమీలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బాక్సింగ్, కిక్ బాక్సింగ్ వంటి క్రీడల ద్వారా యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి నియోజకవర్గానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు, మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు పాల్గొనా న్నరు.వీరితో పాటు సీనియర్ నాయకులు చౌటకురి బాలరెడ్డి, దాసు యాదవ్, చౌటకురి మహిపాల్ రెడ్డి, జ్ఞానేశ్వర్, అకాడమీ నిర్వాహకులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు ఎస్పీ. మహేందర్





**మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల, చిల్డ్రన్స్ హై స్కూల్, గ్రామర్ హై స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, లింగారెడ్డిపేట్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన ఏర్పాట్లు, మౌలిక వసతులు మరియు భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టనున్న భద్రతా ఏర్పాట్లపై తూప్రాన్ సీఐ శ్రీ రంగా కృష్ణ గారు, ఎస్ఐ శ్రీ గంగారాజు గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ సూచించారు.గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు.డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ, అక్రమంగా మద్యం విక్రయం లేదా పంపిణీ చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తూప్రాన్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్‌పోస్ట్‌ను కూడా పరిశీలించి, ప్రతి వాహనాన్ని అప్రమత్తతతో తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు.
ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంట తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, ఎస్ఐ శ్రీ గంగారాజు, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరాయగుట్ట లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం





**చేగుంట ఫిబ్రవరి 5 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం బి ,కొండాపూర్ లో సింగరాయగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి గ్రామస్తుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవంలో 116 జంటలు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. గ్రామం నుంచి ఉదయం గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు భాజా భజంత్రీల మధ్య ఆటపాటలతో ఊరేగింపుతో స్వామివారి ఆలయానికి తీసుకువచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు వేద పండితులు మంత్రోచ్చరణల తో అత్యంత వైబోపేతంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే సింగరాయగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు చేగుంట మండలంతో పాటు, మిద్దొడ్డి, భూంపల్లి, మండలాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎత్తయిన గుట్టమీద కొలువైన ఉగ్ర లక్ష్మి నరసింహ స్వామిని కోరిన కోరికలు తీర్చే దైవంగా ఇక్కడి ప్రజల నమ్మకం, మూడు రోజుల పాటు సాగే లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల వేడుకల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు లక్ష్మి నారాచార్యులు, కృష్ణమాచార్యులు, ట్రస్ట్ మేనేజర్ రాయ రావు నర్సింహారావు, మాజీ సర్పంచులు, ప్రవీణ రామకృష్ణారెడ్డి, బాల నరసింహులు, మాజీ ఎంపిటిసి నవీన్ కుమార్, నాయకులు బూర్గుల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దుర్గారెడ్డి, చంద్రం, తదితరులు పాల్గొన్నారు

